జర్నలిస్ట్ కాలనీ కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 4 : జర్నలిస్ట్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు పూదరి తిరుపతి, అధ్యక్షుడు అయిండ్ల బీం రెడ్డి, ప్రధానకార్యదర్శి బూసాని దేవేందర్ వర్మ, కోశాధికారి భోజన్న, ఉపా ధ్యక్షుడి గా వేణు, రాజు వర్మ, సంయుక్త కార్య దర్శిగా దాయాత్రి కిషోర్ ఆడిటర్ గా జగదీశ్, గౌరవ సలహా సభ్యులుగా ఆర్.నరేందర్, నాలం మదన్ మోహన్, షన్ముగం సురేశ్, శ్రీనివాస్, రాంబత్తుల గంగయ్య తదితరులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులుగా చింత మోహ న్, రాజువర్మ, కాలనీవాసులు గోవర్ధన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

మతిస్థిమితం లేని యాచకుడికి చేయూత

స్వయంగా ఇంట్లో వండిన ఆహారాన్ని అందిస్తున్న కానిస్టేబుల్ మహేశ్

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 4 : దస్తూరా బాద్ మండలానికి చెందిన కానిస్టేబుల్ మహేశ్ నిర్మల్‌లో విధులు నిర్వహి స్తున్నారు. హెల్పింగ్ హ్యాండ్ సం స్థ ఆధ్వర్యంలో బృందం సభ్యులు పలు సామాజిక కార్యక్రమాలను చేపడు తున్నారు. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణంలో దివ్యనగర్ కాలనీలో యా చకుడిగా మతిస్థిమితం లేకుండా తిరుగు తున్న వ్యక్తికి ఆదివారం ప్రత్యేకంగా ఇంట్లో వండిన ఆహారాన్ని, తాగునీటిని అందించి శబాష్ అనిపించుకున్నారు. గత కొన్ని రోజులుగా ఆహారాన్ని అం దిస్తుండడంతో పలువురు వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నత్తనడకన భవన నిర్మాణ పనులు

- గడువు దాటినా పూర్తి కాని నిర్మాణ పనులు
- ఐటీడీఏ ద్వారా భవన నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరు
- పనులు వేగవంతం చేసి భోజనశాలను అందుబాటులోకి తేవాలని విద్యార్థుల వేడుకోలు

దస్తురాబాద్ : ఇంకా ప్రారంభం కాని భోజనశాల

దస్తురాబాద్: భోజనశాలలో ఇంకా పూర్తికాని పనులు

దస్తురాబాద్, ఫిబ్రవరి 4: మండల కేంద్రం లోని బాలికల ఆశ్రమ పాఠశాలలో భోజనశాల పనులు ప్రారంభించి దాదాపు 2 సంవత్స రాలైనా ఇంకా పనులు పూర్తి కాలేదు. పను ల్లో నిర్లక్ష్యం చూపడంతో నత్తనడకన ప సాగు తున్నాయి. నిర్దేశించిన సమయంలో భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నా పనులు ఇంకా పూర్తి కాలేదు. భవనంలో పూర్తైన కలర్,కరెంట్,హ్యాండ్ వాష్‌కి నల్లాలు, తదితర పనులు మిగిలి ఉన్నాయి. దీంతో ఆశగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు భోజన శాల అందని ద్రాక్షగా మిగిలింది. భోజనశాల లేక గత 16 సంవత్సరాల నుంచి భోజన సమయంలో విద్యార్థులు ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బ ందులను తొలగించడానికి అప్పటి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భోజనశాల భవన నిర్మాణం కోసం గిరిజన శాఖ (సమగ్ర గిరిజ నాభివృద్ధి సంస్థ ఊట్నూర్) ఐటీడీఏ ద్వారా ఆర్టికల్ 229 నుంచి రూ. 30 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. భోజనశాల లేక ఇప్పటికి విద్యార్థులు మధ్యాహ్నా,రాత్రి భోజన సమయంలో పాఠశాల ఆవరణలో కింద కూర్చొని భోజనం చేస్తున్నారు. గిరిజన, ఆదివాసీ విద్యార్థుల క్షేమం కోసం, వారికి వస తులను కల్పించడానికి అప్పటి కేసీఆర్ సర్కార్ గిరిజన పాఠశాలలో దశల వారీగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించింది. ప్రసుత్తం పాఠశాలలో 148 మంది విద్యా ర్థులు అభ్యసిస్తున్నారు.అధికారులు చొరవ చూపి పనులు వేగవంతం చేసి భవన నిర్మాణ పూర్తి చేసి భోజనశాలను అందుబాటులోకి తేవాలని విద్యార్థులు కోరుతున్నారు. కాగా ఐటీడీఏ ఏఈ ప్రశాంత్‌ను వివరణ కోరగా సమయం దాటిన మాట వాస్తమేనని, బిల్లులు రాకపోవడంతో పనుల్లో కొంత ఆలస్యమైం దని, బిల్లు కూడా సంబంధిత కాంట్రాక్టర్‌కి వచ్చిందని,15 రోజుల్లో పనులు పూర్తి అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.

విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

సోన్: అప్పటి గురువులతో 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

మామడ, ఫిబ్రవరి 4: మండలంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలలో 1997-98 సం వత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆది వారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనం గా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరప డ్డవారంతా ఒక చోటికి చేరి వారి యోగక్షే మాలు ఒకరినోకరు తెలుసుకొని రోజంతా సరదాగా గడిపారు. విద్యార్థులు 26 ఏళ్ల తర్వాత పాఠశాలకు రావడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. పూర్వవిద్యా ర్థులు భూషన్‌రెడ్డి, వంశీ,శ్రీకాంత్‌రెడ్డి, ప్రణీ త్, చంద్రహాస్, భూవనేశ్వరి,స్వప్న తదిత రులు పాల్గొన్నారు.

- **సోన్ మండలంలో..**

సోన్, ఫిబ్రవరి 4: సోన్ మండల కేంద్రం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-03 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థు లు ఆదివారం కలుసుకున్నారు. అప్పటి జ్ఞాప కాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను సన్మానించారు.

కూచిపూడిలో కళాకారుల ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 4 : నిర్మల్ జిల్లా కు చెందిన నృత్యమాల నాట్య అకాడమీ శిక్షణ బృందం కళాకారులు రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబర్చినట్లు నృత్య అకాడమి శిక్షకురాలు ఏలేటి అంజలి రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో శ్రీరాజరాజేశ్వర భారత కళా సేవాసమితి ఆధ్వర్యంలో వసంత పంచమి మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కూచిపూడిలో నిర్మల్‌కు చెందిన కళాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి నిర్వాహకులతో నాట్య సరస్వతి అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన వీరిని పలువురు అభినందించారు.

అవార్డు, ప్రశంసా పత్రం అందుకుంటున్న బృందం సభ్యులు

డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

భైంసా, ఫిబ్రవరి, 4: డ్రైవర్లు ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలని మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో అన్నారు. ఆదివారం జాతీయ రహ దారి భద్రతా మహోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రైవర్లు బస్సులు నడిపేటప్పుడు ప్రశాంతంగా ఉండాలని, వేరే ఆలోచనలు రాకుండా చూసుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రయాణికులకు సురక్షితంగా చేరవేసే బాధ్యత డ్రైవర్లపై ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహ నాలు నడపరాదన్నారు. అనంతరం 27 సంవత్సరాల సర్వీసులో ఎలాంటి యాక్సి డెంట్ చేయని డ్రైవర్లు ప్రహ్లాద్, వఖీల్ ఖాన్‌కు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో డిపో మేనేజర్ అమృత, ఏఎంవీహెచ్ రజిని, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, చందు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్

ప్రశాంతంగా సీవోఈ ప్రవేశ పరీక్ష

ముధోల్, ఫిబ్రవరి 4: మండల కేంద్రమైన ముధోల్‌లోని ప్రభుత్వ సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహిం చిన సీవోఈ ప్రవేశ పరీక్ష 2024 ప్రశాంతంగా జరిగాయి. 384 మంది విద్యార్థులకుగానూ 369 మంది విద్యార్థులు పరీక్షకు హాజ రు కాగా 15 మంది విద్యార్థులు గైర్హాజరు అయి నట్లు ప్రిన్సిపాల్ ఆర్. అమృతయ్య తెలిపారు.

- **భైంసా మండలంలో..**

భైంసా, ఫిబ్రవరి, 4: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని గురుకుల పా ఠశాల లో మొదటి సంవత్సరం ఇంటర్మీడి యట్‌లో ప్రవేశానికి సీవోఈ సెట్ పరీక్ష నిర్వహిం చా రు. ఇందులో మొత్తం 260 మందికి 246 మంది విద్యా ర్థులు హాజరయ్యారు.

- **సారంగాపూర్ మండలంలో..**

సారంగాపూర్, ఫిబ్రవరి 4 : మండలంలో ని జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో ఆదివారం 2024-2025 సంవత్సరానికి గానూ నిర్వహించిన ఇంటర్మీడియట్ గురు కుల ప్రథమ మొదటి సంవత్సరం ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్ష కేంద్రంలో 432 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కా వాల్సి ఉండగా, 422 మంది విద్యార్థులు పరీ క్షకు హాజరయ్యారు. 10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ రమాకళ్యాణి తెలి పారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. అలాగే పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో 144 సెక్షన్ విధించారు.

ముధోల్: విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్

గావ్‌చలో అభియాన్‌ను విజయవంతం చేయాలి

తానూర్, ఫిబ్రవరి, 4: సోమవారం నుంచి ఈనెల11 వరకు జరిగే గావ్‌చలో అభియాన్ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామా ల్లో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పవా ర్ రామారావుపటేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కార్యకర్తలకు నిర్వహించిన సమవేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్ర ప్ర భుత్వ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గావ్‌చలో అభియాన్ కార్యక్రమ పర్యవేక్షకుడు సతీశ్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీని వాస్, కన్వీనర్ చక్రధర్‌పటేల్, కో-కన్వీనర్ సోమేశ్ బండారే, నాయకులు శివా జీరావుప టేల్, చిన్నారెడ్డి, మారుతి, లక్ష్మరెడ్డి, ఎల్లప్పా, రాజు, దేవిదాస్‌పటేల్ పాల్గొన్నారు.

తానూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

అధైర్య పడొద్దు.. ప్రజాక్షేత్రంలోనే ఉందాం

- **మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

బాసర, ఫిబ్రవరి 4 : రాజకీయాల్లో గెలు పోటములు సహజమని కార్యకర్తలు ఎవరు అధైర్య పడొద్దని ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేద్దామని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం బాసర లోని జ్ఞాన సరస్వతి రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన సర్పంచుల ఆత్మీయ సన్మాన సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఇటీవల పదవీ కాలం ముగిసిన సర్పంచ్‌లను సన్మానించారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్త ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యకర్తలకు అం డగా ఉంటా నని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ సర్పం చ్‌లు,నాయకులు సన్మానిం చారు. కార్య క్రమంలో మాజీ ఎంపీపీ బాబురావు పాటిల్, మాజీ సర్పంచ్‌లు డి.లక్ష్మణ్‌రావు, సుధాక ర్‌రెడ్డి, సీహెచ్ శోభతాయి సాయినాథ్, విద్యదీపక్, సాకారే అనుషబాయి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, డైరెక్టర్ పి ముత్యం, ఆత్మ డైరెక్టర్ పోతారెడ్డి, పార్టీ మండలా ధ్యక్షుడు కోర్వ శ్యాం, పార్టీ సినీయర్ నాయ కులు బాల మల్కన్న, నాగనాథ్, ఆరెపల్లి సాయిలు, ముత్యంరెడ్డి, హరీశ్, తదితరులున్నారు.

మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్‌లు

ఉమ్మడి జిల్లా తహసీల్దార్ల కార్యవర్గం ఎన్నిక

ఎదులాపురం, ఫిబ్రవరి 4: తెలం గాణ తహసీల్దార్ల సంఘం ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఫంక్షన్‌హా ల్‌లో ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఆరేటి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్తేర్ వర్ణ, అసోసియేట్ అధ్యక్షులుగా భోజ న్న(కాసిపేట), శ్యాంసుందర్(జైనథ్), ఉపాధ్యక్షులుగా సుభాష్ చందర్, సం పత్ శ్రీనివాస్, నలంద ప్రియ, కోశాధి కారిగా ఇమ్రాన్‌ఖాన్(నెన్నెల), ప్రచార కార్యదర్శిగా దిలీప్ కుమార్, కార్యదర్శు లుగా తుకారాం, సంతోష్‌రెడ్డి, శ్రీనివా సరావు, లక్ష్మి, వేణుగోపాల్‌లను ఎన్నుకున్నారు.

నేడు ప్రెస్ మీట్

దస్తురాబాద్,ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం లో సోమవారం ఖానాపూర్ నియోజక వర్గ భారాస ఇన్‌చార్జి, నాయకుడు భూ క్యా జాన్సన్ నాయక్ ప్రెస్ మీట్‌ను నిర్వహించనున్నట్లు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి4 : నిర్మల్ పట్టణంలోని డవ్ వృద్ధాశ్రమంలో స్థాని క దేవిబాయి క్రిటికల్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వృద్ధులకు, రిటైర్డ్ ఉద్యోగు లకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు రక్తపరీక్షలు, మధుమేహం,కంటి సమస్యలు, చర్మ వ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులకు చికిత్సలు చేశారు. వైద్య నిపుణులు అవి నాష్, రామచంద్రారెడ్డి, రనీత్‌కుమార్, ప్ర శాంత్, అమరేశ్వర్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, చంద్రిక, అమరేశ్వర్, చంద్రిక, శృతి, కీర్తి ఉన్నారు.

ప్లేట్‌లెట్స్ దానం

భైంసా, ఫిబ్రవరి, 4 : పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 30 సంవత్స రాల హిమబిందుకు ప్లేట్‌లెట్స్ తక్కువ కావడంతో బ్లడ్ డోనర్ గ్రూపులో పోస్టు చేయగానే వాడేకర్ లక్ష్మన్ వెంటనే స్పందించి ప్లెట్‌లెట్స్ దానం చేసి మాన వత్వం చాటుకున్నాడు. ఇప్పటి వరకు 14 సార్లు రక్తదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రాక్టికల్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న నోడల్ అధికారి పర్శురాం

- **ఇంటర్ నోడల్ అధికారి పర్శురాం**

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 4: ఇంటర్మీడి యట్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వ హించాలని ఇంటర్ నోడల్ అధికారి పరు శరాం అన్నారు. నిర్మల్ జిల్లాలో ఈనెల 15 వరకు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను ఆది వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణం లోని వశిష్ట, దీక్ష జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు కల్పిం చిన వసతులను పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరుగ కుండా చూడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిం చిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నర్సింగ్ ఆఫీసర్లు

నిర్మల్ ఆసుపత్రిలో రిపోర్టు చేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి,4: నిర్మల్ జిల్లాలో నూతనంగా ఎంపికైన నర్సింగ్ ఆఫీసర్లు ఆదివారం విధుల్లో చేరారు. నిర్మల్ జిల్లాకు 161 మంది స్టాఫ్‌నర్సులు ఎంపికయ్యారు. ఈ మేరకు కొత్తగా ఎంపికైన నర్సింగ్ ఆఫీసర్లు ప్రధాన ఆసుపత్రిలో విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా.సునీల్, అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

బీసీకుల గణన చేపట్టాలి

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 4: బీసీ కులగణనను వెంటనే చేపట్టాలని జడ్పీటీసీ ఓస రాజే శ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో బీసీ కుల గణన ఆవశ్యకతపై మాట్లాడారు. ముందుగా కులగణన పూర్తిచేసి అనం తరం పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ కులగణనపై పార్టీ లకతీతంగా బీసీలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. బీసీ కుల గణన చేస్తే బీసీలకు అధిక సీట్లు వస్తాయన్నారు. బీసీ రిజర్వేషన్‌లను 40 శాతానికి పెంచాలన్నారు. ఆదివారం మంత్రి వర్గ సమావేశం సమావేశంలో బీసీ కులగణనకు ఆమోదం తెలపాలని కోరారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

తానూర్, ఫిబ్రవరి, 4: మండల కేంద్రానికి చెందిన బోనాల సాయినాథ్(22) ఉరేసు కుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. మృతుడు గత కొన్ని నెలల నుంచి మద్యానికి బానిసై ప్రతిరోజు తాగేవాడు. శనివారం సాయంత్రం చేనుకు వెళ్లి వస్తా నని ఇంటి నుంచి వెళ్లి రాత్రి 7 గంటల ప్రాంతంలో తన స్వంత చేనులో చెట్టుకు ఉరేసు కుని ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుని తండ్రి బోనాల పోషన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

సమస్యాత్మక గ్రామాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తానూర్, ఫిబ్రవరి, 4 : సమస్యాత్మక గ్రామాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముధోల్ సీఐ మల్లేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కేసులు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని సూచించారు. డయల్ 100 కాల్స్ వచ్చిన వెంబడే తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి నిత్యం జీడీ ఎంట్రీ సిబ్బం దికి రోల్‌కాల్స్ నిర్వహించాలని సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ కెమె రాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించి ఏర్పాటుకు కృషి చేయాలని పేర్కొన్నారు. వీరి వెంట ఎస్ఐ లోకం సందీప్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేడు మున్సిపల్ అవిశ్వాస సమావేశం

ఖానాపూర్, ఫిబ్రవరి 4: ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై 9 మంది కౌన్సి లర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమా వేశం నిర్వహించనున్నారు. నిర్మల్ ఆర్డీవో రత్నాకళ్యాణి అధ్వర్యంలో ఈ సమావేశం జరు గనుంది. ఆరు నెలల క్రితం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ కలెక్ట ర్‌కు పలువురు కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. కాగా కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేసి, జన వరి 5న ఆర్డీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఒక రోజు ముందు మున్సిపల్ చైర్మన్ హైకోర్టు నుంచి స్టే తీసుకురావడంతో అవిశ్వాసం తాత్కలికంగా వాయిదాపడింది. అవిశ్వాసలపై హైకోర్టు స్టే ఎత్తివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం బలని రూపణకు మున్సిపల్ కార్యాలయంలో నిర్మల్ ఆర్డీవో రత్నాకళ్యాణి అధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కౌన్సిలర్లు తెలిపారు. ఖానాపూర్ మున్సిపాలిటీలో 12 మంది కౌన్సిలర్లు ఉండగా ఇందులో పార్టీలకు అతీతంగా 9 మంది కౌన్సిలర్లు మున్సి పల్ అభివృద్ధి కోసం అవిశ్వాసం ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు.

వృద్ధుడికి ఆశ్రయం కల్పించిన అధికారులు

నిర్మల్ చైన్‌గేట్, ఫిబ్రవరి,4: నిర్మల్ పట్టణంలో మతిస్థిమితం లేకుండా ఓ వృద్ధుడు రోడ్లపై తిరుగుతుండగా జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాలతో అధికారులు ఆ వృద్ధుడిని చేర దీసి స్థానిక డవ్ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి దేవి మురళి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 4 : తెలంగాణ ఆమ్‌ఆద్మీ పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన దేశ్‌పాండేను ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ హైదరాబాద్‌లో కలి శారు. పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ఇన్‌చార్జి సూచించినట్లు తెలిపారు.

నేటి నుంచి సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

ఖానాపూర్, ఫిబ్రవరి 4 : ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివసాయి సమాజ్ ప్రాంగణంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం నుంచి ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నాయి. భక్తులు వారం రోజుల పాటు నియమ నిష్టలతో సచ్చరిత్ర పారాయణం చేయనున్నారు. ఆలయ 27వ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం నుంచి శ్రీసాయి చరిత్ర పారాయణం, 9న సాయి పల్లకీ సేవ, అభిషేకం, 10న మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురారోహనం, 11న స్థాపిత దేవతల పూజలు, అర్చనలు, గణపతి మహాయజ్ఞం, 12న ఆలయ దిగ్భలి, జయది హోమం, పూర్ణాహుతి, భక్తులచే మాహా కుంభాభిషేకం అనంతరం భక్తులకు మహా అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆదిలాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల నుంచి రెండు లక్షల మంది భక్తులు బాబా దర్శనానికి తరలి రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు అంచన వేస్తున్నారు. ఉత్సవాల కోసం బాబా ఆలయాన్ని అంగరంగవైభవంగా ముస్తాబు చేశారు.

మాక్ టీజీ సెట్

కుంటాల, ఫిబ్రవరి, 4: మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఐదో తరగతి నమునా గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వ హించారు. సృజన విద్యానిలయం, నవభారత స్కూల్, శాంతినికేతన్, విజయసాయి, వాసవి, శ్రీ వాసర తదితర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థు లకు బహుమతులు అందజేశారు.

కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్, ఫిబ్రవరి 4: ఖానాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఆదివారం సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మహాజన్ జితేందర్, అధ్యక్షుడిగా ఎర్ర సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా తగిలిపెల్లి ఆనంద్, కోశాధికారిగా చౌదారపు రవీందర్, కార్యవర్గ సభ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్ని కైన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాతో సన్మానించారు. సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాజేశ్, బుచ్చన్న, విశ్వ నాథం, ప్రభకర్, సుధర్శన్ తదితరులు పాల్గొన్నారు.